# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 18, ఫిబ్రవరి 2025 పేజీలు - 8


### ప్రజావాణి ఫిర్యాదుల పై

# ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి సందర్భంగా గత రెండు వారాలుగా మిగతా 3లో

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక పెద్దగట్టు

- సమ్మక్క సారక్క తరువాత అంతటి ప్రాశస్త్యం కలిగిన జాతర
- ప్రభుత్వం చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉంది
- మౌళిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత
- 30లక్షలకు పై చిలుకు భక్తులు హాజరు : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి





సూర్యాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దగట్టు జాతర ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారక్క తరువాత దురాజుపల్లి పెద్దగట్టు జాతర అంతటి ప్రాశస్త్యం కలిగిందన్నారు. చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు మీద జరుగుతున్న లింగమంతుల స్వామి జాతరను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటి మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి భక్తులతో కలిసి భేరి మ్రోగించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఆలయ కమిటి ఛైర్మన్ నర్సయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 16వ శతాబ్ధములో మొదలైన ఈ జాతర పురాతన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబింప చేస్తుందన్నారు. అటువంటి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జరిగేలా రెండేళ్ళకు ఒక మారు జరుగుతున్న ఈ జాతరకు భక్తులకు మౌళిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతరను పురస్కరించుకొని ఐదు కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి 30 లక్షలకుపై చిలుకు భక్తులు ఈ జాతరలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. అందుకు తగినట్లుగానే మౌళిక సదుపాయాల కల్పనతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. అనంతరం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్యసహాయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తుల రాకపోకలతో పాటు వారి అవసరాల కోసం ప్రత్యేక పర్యవేక్షణ పెట్టడంతోపాటు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, వైద్యశిభిరాలు, క్యూ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

# నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గాను నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంసిఓలతో వివిధ అంశాల పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయడంలో భాగంగా ముందుగా బ్యాగులలో మట్టి నింపడాన్నీ పూర్తిచేయాలని షెడ్ నెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నర్సరీల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని, నీడ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా నర్సరీలలో ఏ మొక్కలు ఎంత శాతం పెంచాలో ఆ మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నర్సరీల పెంపకంలో చివరిగా నిలిచిన మండలాల అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్షిస్తూ నర్సరీల పెంపకం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి నర్సరీల పెంపకం పై మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలనపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జనవరి 26న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన 31 గ్రామపంచాయతీల మాదిరిగానే, తక్కిన గ్రామాలలో జాబితాల పరిశీలనను ఈనెల 20 లోపు పూర్తి చేయాలని చెప్పారు. ఎంపీడీవోలు, ఎంఎస్ఓలు ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలన, గ్రౌండింగ్, తదితర అంశాలను సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు. జిల్లా స్థాయిలో తీసుకున్న నిర్ణయాన్ని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని తెలిపారు. జనవరి 26న ప్రారంభించిన 31 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శిలు, మేస్త్రీలకు ఇదివరకే వెరిఫికేషన్ గురించి తెలియజేయడం జరిగిందని, అలాగే తక్కిన గ్రామాలలో జాబితా పరిశీలన ఉండాలన్నారు. అర్హుల జాబితా పరిశీలనలో ఎట్టి పరిస్థితులలో తప్పు చేయవద్దని ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. 31 గ్రామాలకు సంబంధించి మొదటి జాబితాలో ఆమోదించబడిన జాబితాను తక్షణమే కలెక్టర్ లాగిన్‌కు పంపించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌లో భాగంగా ముందుగా గుడిసెలు, పూర్తిగా కొత్తగా మార్కౌట్ ఇచ్చిన వాటిని మాత్రమే తీసుకోవాలని, చెల్లింపులు దశలవారీగా ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీవోలు, ఎంపిడిఓలు మండలాల ప్రత్యేక అధికారులు, ఏపీఓ, ఎంసీఓలు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి బందోబస్తు పర్యవేక్షణ చేసిన ఎస్పీ

వివరాలు 8లో


## సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని నల్గొండ స్టాఫర్, నల్గొండ టౌన్, నల్గొండ అర్బన్, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ, నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం, చిట్యాల, నార్కట్‌పల్లి, గట్టుప్పల, గుడిపల్లి, తిప్పర్తి, మాడ్గులపల్లి, వేములపల్లి, మునుగోడు రూరల్, చండూరు రూరల్, కొండమల్లేపల్లి టౌన్, దేవరకొండ టౌన్, దేవరకొండ రూరల్, డిండి రూరల్, నేరేడుగొమ్ము, చందంపేట, పెద్దవూర.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య



# బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం




రాజపేట, మేజర్ న్యూస్ : నెమిల గ్రామానికి చెందిన పాల సిద్ధులు గౌడ్ ఇటీవల ప్రమాద వశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మరణించ వారి కుటుంబ సభ్యుల ను సోమవారం సామా జికవేత్త, జెల్ల ఫౌం డేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి వారి పిల్లలకు చదువుకు తమ జెల్ల ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షులు మేకల రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మార్కు శివ యాదవ్, నాయకులు బుర్గు శేఖర్ రెడ్డి, మంత్రి రాజు, సోమరం భిక్షపతి, బిమగని శివ, ప్యాట నగేష్, మెందు భగవన్ రెడ్డి, పవన్, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

# ఓటర్లను కలిసిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లాకి వెళ్తున్న భారతీయ జనతా పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌కి చౌటుప్పల్‌లో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పురపాలక కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలోనల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, మండల ఎమ్మెల్సీ కన్వీనర్లు లచ్చిరెడ్డి, చిలువేరు దుర్గయ్య, చినుకని మల్లేష్ యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, మునగాల తిరుపతిరెడ్డి, బాతరాజు సత్యం, పాలకూర్ల జంగయ్య, ఉడుగు యాదయ్య, శాగ చంద్రశేఖర్ రెడ్డి సురేష్ శ్రీధర్ అంజయ్య గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుని కలిసిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ శిక్షణ తరగతులకు రెండవ రోజు ముఖ్యఅతిథిగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజక వర్గానికి చెందిన చౌటుప్పల పురపాలక కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్ద గొని మౌనిక రమేష్ గౌడ్ వారినికలిసి సత్కరించారు. అనంతరం జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ అలవేరు కృష్ణను కలిసి సత్కరించారు. ఆమెతోపాటు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా లింగమంతుల స్వామి జాతర



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల గుట్టపై లింగమంతుల స్వామి జాతరను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు పట్టణం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. లింగా ఓలింగ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు బోనాలు సమర్పించి యాటపోతులతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకు న్నారు. అంతకుముందు యాదవ సంఘం నాయకులు రెండు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు.


# వడపర్తి గ్రామంలో మల్లన్న పండగ వేడుకలు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో మల్లన్న ఎల్లమ్మ జాతర పండుగకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఎలిమినేట్ కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించారు. వడపర్తి గ్రామంలో మల్లన్న జాతరలో అన్నదాత బరిగే బిక్షపతి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.అంగరంగ వైభవంగా మల్లన్న జాతరలో పూజలు చేసి శివసత్తులుతో ఊగుతూ ఒగ్గోలు డప్పుసప్పులతో నాట్యం చేసుకుంటూ అగ్నిగుండం నడుచుకుంటూ దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉడుత ధనకోటి, సంకూరి శ్రీకాంత్, బండి వెంకటేష్, మేడబోయిన వెంకటేష్, రాజు, ఉడుత జంగయ్య, ఐలయ్య మేడబోయిన బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఓబిసి చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్‌ను

# ఘనంగా సన్మానించిన బెండ శ్రీకాంత్



భువనగిరి, మేజర్‌న్యూస్ : టిపిసిసి ఓబీసీ విభాగం విస్తృత స్థాయి సమావేశం ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కులగనన విజయవంతంగా పూర్తయిందని బడుగు బలహీన వర్గాలు అందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని మాట్లాడుతూ కష్టపడి పని చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీలు అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ పాల్గొని కష్టపడి పని చేసిన వారికి పీసీసీలో నామినేటెడ్ పోస్టుల్లో అవకాశాలు కల్పించాలని మాటలాడినారు. తదనంతరం అజయ్ సింగ్ యాదవ్‌ని, నూతి శ్రీకాంత్ గౌడ్‌ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా నాయకులు చిన్న బత్తిని లూర్దయ్య, గాజుల కుమార్, రత్న రాజశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

మోత్కూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన కురుమేటి శ్రీను కుమారుడు నవీన్ పారామెడికల్ కోర్సు చదవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని బండ విజయ్ రెడ్డి ద్వారా ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి ఆ కుటుంబాన్ని సందర్శించి రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే భవిష్యత్తు మెరుగవుతుందని, ప్రతి విద్యార్థికి చదువు అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తమ వంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డైరెక్టర్ ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

మోత్కూరు, మేజర్‌న్యూస్ : క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని ఎస్సై డి.నాగరాజు, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ పోటీలను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు అన్ని వయస్సుల వారికి ఎంతో అవసరమని, మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి, ఆనందానికి దోహదపడుతాయని అన్నారు. క్రీడలనిర్వహణతో క్రీడాకారుల ప్రతిభ, స్ఫూర్తిని వెలికి తీయవచ్చు అన్నారు. వివిధ శాఖలలోని ఉద్యోగులు, వివిధ రంగాలలోని వ్యాపారులు, యువత, సామాజిక వేత్తలు నిత్యం తెల్లవారుజామున ఆట స్థలానికి వచ్చి ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వెలిమినేటి జహంగీర్, మద్ది సోమేశ్వర్, రామచంద్రు, బయ్యని నర్సింహా, కె వెంకటేశ్వర్లు, లింగస్వామి, మర్రి అనిల్ కుమార్, పోచం సోమయ్య,మోత్కూరు రమేష్, అన్నెపు యాకు,గనగాని నర్సింహా, చొల్లేటి సోమేశ్ , కాపర్తి సైమన్, జాషువా ఆదిత్య, పురుగుల శ్రీను,, పల్లపు సాయి, అశోక్, భాస్కర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

## కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ మధు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో అములూరు గ్రామానికి చెందిన గుంజ బాస్కర్ (34) తన పొలం వద్ద ఉన్న బోర్ మోటార్ పోయాకపోవడంతో స్టార్టర్ బాక్స్ తెరిచి ఫ్యూజ్ మారుస్తుండగా ప్రమాద వశాత్తూ కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. ఇట్టి సంఘటన పై అతని భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభించిన సీఐ నవీన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వూరే రాములు (రాష్ట్రపతి) స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ భీమనమోని యాదయ్య ప్రారంభించారు. మొదటి బహుమతి 50,000/-, రెండవ బహుమతి 30,000/-, 1.టోర్నమెంట్‌లో హ్యాట్రిక్ వికెట్ తీసిన వారికి 1000/-, బహుమతి 2. టోర్నమెంట్‌లో హ్యాట్రిక్ సిక్స్ కొట్టిన వారికి 1000/- బహుమతి, 3.గ్రౌండ్ బయట సిక్స్‌ను క్యాచ్ పట్టిన ఆడియన్స్‌కు 501/-, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దాత పుల్కరం శేఖర్ 3333/- బహుమతి. ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిళ్ల లక్ష్మమ్మ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

## - బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్ న్యూస్ : చింతపల్లి మండలం వింజమూరు గ్రమానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిళ్ల బాలయ్య మాతృమూర్తి నాగిల్ల లక్ష్మమ్మ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం వింజమూరు గ్రామంలో నాగిల్ల లక్ష్మమ్మ మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిళ్ల లక్ష్మమ్మ మృతి బాధాకరం అని ఆయన అన్నారు. నాగిళ్ల బాలయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్, అరెకంటి రాధాక్రిష్ణ, మిడిదొడ్డి లక్ష్మయ్య, మిడిదొడ్డి రామస్వామి, అరేకంటి మురళీ, విజయ్, ఏర్పుల జంగయ్య పోలే చిన్న, బండ్ల కాశయ్య తదితరులు ఉన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రములోని సాయి రాఘవేంద్ర ఫంక్షన్‌లో జరిగిన ఎలిమినేటి. సైదులు సంతోష కూతురు శేశ్విత కుమారులు చరణ్, మణికంఠ గార్ల నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం. చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల. కృష్ణ యాదవ్,మాచర్ల. శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంఘాల సొమ్ము స్వాహాతో ఐకెపి అధికారులు

# గ్రామ పంచాయతీలో నిర్బంధం

## - కన్నీరుమున్నీరు అవుతున్న మహిళలు
## - శ్రీనిధి, బ్యాంక్ లోన్‌లు కట్టకున్న కట్టినట్లు చూపించిన విఓఏ
## - గగ్గోలు పెడుతున్న మహిళలు




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన మహిళ సంఘాల సొమ్మును దుర్వినియోగంతో ఐకెపి అధికారులను గ్రామ పంచాయతీలో నిర్బంధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. స్థానిక మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఐకెపి విఓఏ (విభికే) ప్రతి నెల నెల మహిళా సంఘాలకు చెందిన శ్రీనిధి డబ్బులను, బ్యాంకు లోను డబ్బులను సంఘం అకౌంట్ లలో జమ చేయకుండా తన సొంత అవసరాలకు ఉపయోగించుకోవడంతో మహిళా ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామానికి వచ్చిన ఐకెపి ఉద్యోగులను సోమవారం గ్రామ పంచాయతీ లో నిర్బంధించారు.దాదాపు 4 గంటలు సేపు గ్రామ పంచాయతీలో నిర్బంధించి మా సొమ్ము లెక్క తెలేవరకు విడిచి పెట్టమని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.ఐకెపి అధికారులు తెలిపిన లెక్కల ప్రకారం దాదాపు గ్రామానికి చెందిన మహిళా సంఘాల నిధులు రూ.11 లక్షల నుంచి 12 లక్షల వరకు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.కానీ మిని బ్యాంక్ అకౌంట్ సేవలు కూడా విఓఏ నడపటం గమనార్హం. మినీ బ్యాంక్ ద్వారా కూడా మా సొమ్మును అక్రమంగా తీసుకున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. దీంతో మహిళలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కష్టపడి నెల నెల సంపాదించుకున్న సొమ్మును కడుతున్నమని మహిళలు వాపోతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 30 నుంచి 40 లక్షల వరకు నిధులను దుర్వినియోగం చేసినట్లు తెలుపుతున్నారు.ఏది ఏమైనా ప్రతి నెల ఐకెపి అధికారులు పర్యవేక్షణ లేకపోవడం కూడా కంచే చెను మేసిన చందగా విభీకే వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. చివరికి పోలీసుల జోక్యంతో మహిళా సంఘాల నిధులను దుర్వినియోగం చేసిన విబికేను స్టేషన్‌కు తరలించంతో మీ సొమ్మును ఖచ్చితంగా కట్టిపిస్తామని ఒప్పించండతో మహిళలు సద్దుమనిగారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ సోమవారం ప్రారంభం కాగా 25 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. కాగా జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా వివిధ పథకాల కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనుల మంజూరి, పనుల గ్రౌండింగ్, పురోగతి, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరం లేని చోట పనులు మంజూరైనట్లైతే వెంటనే వాటిని రద్దు చేయాలని, పనులు మొదలు పెట్టన చోట మొదలు పెట్టాలని, పనులలో పురోగతి రావాలని ఆమె సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ప్రత్యేకంగా పరిష్కరించాలని, జాప్యం చేయవద్దని అన్నారు. అలాగే ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ఎప్పటిలాగే ఈ సోమవారం వ్యక్తిగత సమస్యలు, భూములకు సంబంధించిన విషయాలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులున్నారు.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు... ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట పునఃప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా? ఇవాళ దగ్ధమవుతున్న అరణ్యాల్ని మరల సృజించడం సాధ్యమా?

ప్రకృతి ప్రసాదించిన అపురూప వరాలు అరణ్యాలు. మానవాళికి అవాసంగా, ఆసరాగా ఈ అరణ్యాల గొప్పతనాన్ని, వాటి సహజ సౌందర్యాన్ని విభూతి భూషణ్ బందోపాధ్యాయ 'వనవాసి' నవలలో అద్భుతంగా చిత్రించారు. 'అడవి గాచిన వెన్నెల' అంటారు. కానీ చంద్రోదయాన్ని, హొయలు పోయే వెన్నెల అసలుసిసలు సౌందర్యాన్ని అడవిలో మాత్రమే చూడగలం. 'అడవి తల్లికీ దండాలో' అని మనవాళ్ళు పాడుకుంటారు. అటవీ వైవిధ్యాన్ని, మాయమర్మం ఎరుగని ఆదివాసుల జీవన రీతులను అల్లం రాజయ్య, సాహుల 'కొమురం భీము', వసంతరావు దేశ్‌పాండే 'అడవి' నవలల్లోనూ చదివి ముగ్ధులమవుతాం. కేశవరెడ్డి నవల 'అతను అడవిని జయించాడు' ఒక దృశ్యకావ్యమనే చెప్పాలి.

సూర్య



# టీచర్స్‌కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్చీ ప్రారంభం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని టీచర్స్‌కాలనీలో ప్రజల భాగస్వామ్యంతో రూ.4.50 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆర్చీని టీచర్స్‌కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తాటి ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి ఎం.ఎస్.ఎన్.రాజు, పలువురు కార్యవర్గ సభ్యులు కలసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్స్‌కాలనీకి అన్ని మౌలిక సదుపాయాలు తీర్చడానికి కమిటీ తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్చి నిర్మాణానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో రూ.10లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చూడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సరస్వతీ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు సోమ లక్ష్మమ్మ, కాలనీ పెద్దలు మంత్రిప్రగడ అప్పారావు, శంకర్‌గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్‌గౌడ్, రామచంద్రగౌడ్, గడ్డం వెంకటేశ్వర్లు, ధర్మారావు, చిట్యాల అనంతరెడ్డి, చంద్రమౌళి, కర్ణ శ్రీను, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పండ్ల పంపిణీ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో మాజీ ఎంపిటిసి కడియం స్వప్న వెంకటరెడ్డి విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగేష్, గోపాల్, రామకృష్ణ, లాజర్, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం ఆంజనేయస్వామి ఆలయ

# వార్షికోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయ ఆంజనేయ స్వామి ఆలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల గోడపత్రికను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు ఆలయ నూతన చైర్మన్ కుర్రి గోపయ్య యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు చిత్తలూరి శివయ్య లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ఈ నెల 23న తాను దాతగా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పద్మావతి హాజరుకానున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ఆలయాలు వార్షిక వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ చైర్మన్ కొర్రి గోపయ్య యాదవ్ పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# భక్తులు, ప్రజలకి అన్ని సదుపాయాలు కల్పించాలి

## కుటుంబ సమేతంగా పెద్దగట్టు స్వామి వారిని దర్శించుకున్న కలెక్టర్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : దురాజుపల్లి శ్రీలింగమంతుల స్వామి జాతరలో రెండవ రోజు చౌడమ్మకి భోనాలు సమర్పణలో భాగంగా పెద్దగట్టు దేవాలయంను ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్, యాదవ పూజర్లు మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు నిబద్ధతతో మొక్కులు చెల్లించే భక్తులకి, వచ్చే ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీ పెరుగుతున్నందున దేవాలయం వద్ద క్యూ లైన్, మెట్ల ద్వారా వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీసు యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గుట్టపైన, కింద పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే భక్తులకి త్రాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. జాతరలో అధికారులు అందరు సమన్వయంతో తమకి కేటాయించిన సెక్టార్లలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, తహశీల్దార్‌లు శ్యామ్‌సుందర్ రెడ్డి, కృష్ణయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ప్రత్యేక అధికారులు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన కార్యాలయము నందు సమీక్ష సమావేశం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్ట కు విచ్చేసిన దేవాదాయ శాఖ కమిషనర్ ఎన్. శ్రీధర్, జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కరరావు వారి సమక్షంలో తేదీ 19-2-2025 నుండి తేదీ 23.2.2025 నిర్వహింపబడు మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవములు ఏర్పాట్ల నిమిత్తము జిల్లా అధికారులు, దేవస్థానం ప్రధాన అర్చకులు, ఆలయ అధికారులచే దేవస్థాన కార్యాలయము నందు సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఇట్టి సమావేశంలో తేదీ 23-2-2025 మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమము నిర్వాహనకు సంబంధించి ఇప్పటివరకు గైకొనబడిన చర్యలు, ఇంకనూ చేపట్టవలసిన చర్యలు, విచ్చేయు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల ఏర్పాటులకు, భక్తుల సదుపాయములకు సంబంధించి సంబంధిత శాఖల వారల రివ్యూ సమావేశము ఏర్పాటు చేసినారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీ స్వామివారి దివ్య విమాన స్వర్ణ గోపుర పూజా కార్యక్రమములను శాస్త్రోక్తముగా, వైభవో పేతముగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేసినారు. 23. 2. 2025 భక్తుల రద్దీ అధికముగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యములు తలెత్తకుండా అన్ని శాఖల వారాలు పూర్తి సమన్వయముతో ఇట్టి కార్యక్రమమును దిగ్విజయం చేయుటకు సూచించారు. ఇట్టి సమీక్షలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఏసిపి రమేష్,1 ఇతర జిల్లా అధికారులు పోలీసు ఇన్స్పెక్టర్లు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. మహా కుంభ సంప్రో క్షణ, బ్రహ్మోత్సవములు పురస్కరించుకొని దివి, 17-2- 2025 సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల 30 నిమిషముల నుండి ఆలయ శుద్ధి కార్యక్రమము నిర్వహింపబడినది. ఆలయ శుద్ధిలో భాగముగా ఆలయము ఆలయ ప్రాకారము పరిసర ప్రాంతములన్నియు శుభ్రం చేయుట జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఈవో భాస్కర్ రావు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా జరిగిన

# శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవిందనామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల కార్యదర్శి బి.సైదులు అన్నారు. సోమవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే మలక్ పేట, మరియు కార్వాన్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి వీడ్కోలు సమావేశము, పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరమని, విద్యార్థి దశ నుండే వినడం నేర్చుకుంటే సగం గెలిచినట్టే అని ఆయన అన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.వెంకట్ రావు, పోచంపల్లి ఎంజెపి స్కూల్ ప్రిన్సిపల్ నాగభూషణ చారి, ఏటీపీ శ్వేత, డిడబ్ల్యు లక్ష్మి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సమగ్రత, ప్రత్యేకతతో దేశానికి తెలియజేసింది కేసీఆర్ అన్నారు. ఆయన తెలంగాణ ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కేసీఆర్ దూరదృష్టి, సంకల్పబలం, ప్రజల పట్ల మమకారం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం, జిల్లా నాయకులు కుందే వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూల వెంకటేష్, మేకల శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి సురేష్ కుమార్, నందిపాటి వెంకన్న, ఐతగోని విజయ్, ఐతగోని శ్రీశైలం, వరంగంటి శంకర్, బొడ్డు రవి, ఖమ్మంపాటి నరసింహ, దోటి కరుణాకర్, ఈద శరత్ బాబు, సింగం సైదులు, గజ్జల బాలరాజు, సాదు రాము, గుర్రాల సురేష్, బోయపర్తి సురేందర్, జిల్లా సుఖేందర్, బండారు శ్రీనివాస్ వల్లూరి లింగయ్య, రడం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బారాస పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంచి పెట్టారు. తదనంతరం ఆసుపత్రిలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసినారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పద్నాలుగేళ్ళ సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా చారిత్రాత్మక పథకాలకు రూపకల్పన చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడిన ప్రజల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలబడ్డాడు అని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అసమర్థ చేతకాని కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పథకాలు ప్రజలకు అందించలేని ఈ దుష్ట పాలన అంతం అయ్యి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పయిడిమర్రి సత్యబాబు, మాజీ కౌన్సిలర్స్ మేదర లలిత, కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, అలవాల వెంకట్, షేక్ సాధిక్, సంపెట ఉపేందర్ గౌడ్, చింతల నాగేశ్వరరావు, పిట్టల భాగ్యమ్మ, కర్ల సుందర్ బాబు, మహ్మద్ ఇమ్రాన్ ఖాన్, దొంగరి శ్రీనివాస్, కనగాల శ్రీధర్, కలకొండ గోపయ్య, చీమ శ్రీనివాసరావు, చింతల లింగయ్య, బత్తుల ఉపేందర్, షేక్ ఆరీఫ్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, సుంకర అభిధర్ నాయుడు పాల్గొన్నారు.



**భూదాన్‌పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్



రావు జన్మదిన వేడుకలను సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతరము ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, నాయకులు కోట మల్లారెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, చిలువేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, నోముల మాధవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**భువనగిరి :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సర



పాలనలో పేద నిరుపేద కుటుంబాలకు అనేక సంక్షేమ ఫలాలను అందించి ఆదుకున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర సాధకుడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి భువనగిరి మాజీ శాసనసభ్యుడు పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సంధీప్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి చైర్మన్ కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణం, మండల అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, మండల కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్, నాయకులు ఆతికం లక్ష్మీ నారాయణ, సురపల్లి రమేష్, అబ్బగాని వెంకటేష్, అజీముద్దీన్, తుమ్మల పాండు, కుశంగల రాజు, శివ, సూరజ్, సైదులు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, కల్వకుంట్ల



చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా బండ రామారం రోడ్డు వైపున ఉన్న నూతన అంబేద్కర్ భవనం వద్ద కేక్ కట్ చేసి కెసిఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. తదనంతరం మండల కేంద్రంలోని ఆసుపత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపకం చేసినారు. అనంతరం మాజీ జెడ్పి చైర్మన్ దీపిక ఇంటి వద్ద మొక్కలను నాటినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తడక మల్ల రవి తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** తెలంగాణ జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు మళ్ళీ



కోరుకుంటున్నారని ఆయన తిరిగి అధికారంలోకి వస్తేనే తమ బతుకులు బాగుపడతాయని ప్రజలు బలంగా కోరుతున్నారని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయన కేక్ కట్ చేసి అభిమానులు బీహార్ ఎస్ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని అన్నారు ఇంతవరకు రైతుబంధు లేదని కొంతమందికే రుణమాఫీ చేసి అందరికీ చేశామని కాంగ్రెస్ నేతలు హాయ్ మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీకొడుతున్నారని అన్నారు. మళ్లీ తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని సీఎంగా కేసీఆర్ రావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అన్ని రకాల ప్రభుత్వ పథకాలను పొందాలని పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పథకాన్ని అమలు చేయలేక ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై తమ పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ మోసా లపై ప్రజలే తిరగబడి రోజు దగ్గరలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు అభిమానులు కార్యకర్తలు కలిసి వైకుంఠ ద్వారం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మాజీ సీఎం కేసీఆర్ పాటలపై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నృత్యం చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**చిలుకూరు :** చిలుకూరు మండలంలోని శాఖా గ్రంథాలయంలో తెలంగాణ రాష్ట్ర



వ్యవస్థాపక అధ్యక్షులు ఉద్యమ రథసారథి 60 ఏళ్ల కల సహకారం అపర భగీరథుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు చిలుకూరు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు బెల్లంకొండ నాగయ్య, అల్లి ఉపేందర్, పిఎస్‌సిఎస్‌సి చైర్మన్ అలస కాని జనార్ధన్, మాజీ ఎంపీపీలు దొడ్డ సురేష్, కొండ అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ కడియాల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ ఆప్షన్ జాన్మియా, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఎస్కే రఫీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా మండల కార్మిక విభాగం నాయకులు చిలువేరు నరసయ్య మండల యువజన నాయకులు మాదాసు శీను గౌడ సంఘం నాయకులు బెల్లంకొండ వేలాద్రి అమర గాని లింగరాజు పిల్లుట్ల కనకయ్య మల్లె పంగు శోభన్ షేక్ షాకీర్ కొండ ఉదయ్ ఉడుం కోటేశ్వరరావు అల్లి ఆంజనేయులు ఏపూరి సైదులు మాదాసు రాజు పిచ్చయ్య, సురగని సైదులు, కాలతిరిపి ఓబులు బొల్లె రాజు పాల్గొన్నారు.

**నల్లగొండ రూరల్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధినేత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలో పలు కార్యక్రమాలను చేసి ఘనంగా నిర్వహించారు ఎస్ఎల్బీసీలో గల మెడికల్ కళాశాల వద్ద మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పలు మొక్కలను నాటారు అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాతలు పాల్గొన్నారు కేక్ కటింగ్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాలు పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్ నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలోని మిషన్ భగీరథ ప్లాంట్ దగ్గర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలను పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చిన తెలంగాణను10 సంవత్సరాల పరిపాలన కాలంలో బంగారుమయం చేసిన ఘనత కెసిఆర్ కె దక్కిందని, సంక్షేమ పథకాలు అందించడంలో రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, వృద్ధాప్య పింఛన్లను చెప్పిన మాట ప్రకారం అందజేసి అందరి మన్నలను పొందిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానాలకు మోస పోయి కాంగ్రెస్‌ను గెలిపించారని, అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే ప్రజలకు కేసిఆర్ విలువ తెలిసి వచ్చిందని రానున్న స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు. మళ్లీ సారే కావాలి,కారే రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారని అతి త్వరలో అది జరగడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, మాజీ ఎంపీటీసీలు గాడుదుల రజిత లింగరాజు యాదవ్, ఏర్పుల నరేష్ బత్తుల విజయ్, మాజీ సర్పంచులు కొంపెల్లి రాంరెడ్డి, కొచ్చర్ల బాబు, అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్, యూత్ నాయకులు కనకటి మహేష్ గౌడ్, లింగ మల్లయ్య, వీరమల్ల యాదగిరి, ఉప్పుల వీరు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**మోతె :** ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మాజీ ముఖ్యమంత్రి



కేసీఆర్ నిండు నూరేళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అన్నారు. సోమవారం మోతే మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా, ప్రజలకు అండగా మా గుండె నీ గుండెల్లో నిండిన ఇల్లు అని ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా, రైతులకు రారాజుగా, రైతు బాంధవుడుగా, ఆసరా పింఛన్లతో అలుపెరగని నేతగా, తెలంగాణ రాష్ట్రమం తా నీటితో నింపి ప్రజల గుండెల్లో పోనిగి పొరులుతున నెలతల్లి గుండెలో అపరభగీరథుడిగా, భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీతో కన్నతల్లితండ్రిగా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. ప్రజలతో నీరాజనాలు పొందిన మా తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు నూకల యుగంధర్ రెడ్డి, మిక్కిలినేని సతీష్, యూత్ అధ్యక్షులు జానీ పాషా, మాజీ సర్పంచ్ గాంధీ, మల్లయ్య గౌడ్, వెంకటేశ్వర్లు, దోసపాటి నరేష్, నవీన్, జగన్, రాము, బొర్రజు సతీష్ యాదవ్, ఉపేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మునగాల :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, తెలంగాణ రాష్ట్ర తొలి



ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నూతన మండల పార్టీ కార్యాలయం అరవపల్లి రాజా కాంప్లెక్స్‌లో బిఆర్ఎస్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు తోగరు రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో సంబరాలు నిర్వహించారు. తోగరు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. మండలం లోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసి. అన్ని వర్గాలకు సామాన్యాయం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిం చారు. భగవంతుడు, ప్రజల ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యా లతో ఉండాలని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత నాయకులు, కార్యకర్తలు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ జన్మదిన వేడుకలలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అజయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తోగరు సీతారాములు, రామిరెడ్డి, మాజీ జడ్పిటిసి కోళ్ల ఉపేందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రదీప్, మునగాల గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్.పి.రామయ్య, సైదా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన






సందర్భంగా మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో యూత్ నాయకులు వల్లంల సంతోష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ జన్మదిన కేకును కట్ చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్ హాజరై కార్యకర్తలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**గుర్రంపోడ్ :** బిఆర్ఎస్ అధి నేత కేసిఆర్ జన్మదిన సంద ర్భంగా సోమవారం గుర్రం పోడు మండల కేంద్రంలో జరిగిన జన్మదిన వేడుకలకు రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముఖ్య అతి థిగా హాజరై కేక్ కటింగ్ చేసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలే రామచంద్రయ్య, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగస్తుల రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు సైదిరెడ్డి, వేముల యాదయ్య, గుర్రంపోడు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని పైలాన్ పార్క్ ఆవరణంలో మాజీ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి చౌటుప్పల మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత రాష్ట్ర సమితి మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. వారి సమక్షంలో గ్రామ,మండల జిల్లా రాష్ట్ర నాయకుల అందరూ కలిసి కేక్ కట్ చేసి ఇరువురు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన తోనే ఫ్లోరోసిస్ దృష్ట్యా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో పైలాన్ పార్క్ ఏర్పాటు ఘనత కెసిఆర్ దే అని కొనియాడారు. కెసిఆర్ జన్మదినం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ పుట్టినరోజు సందర్భంగావారు నూరేళ్లు ఆయుషుతో బ్రతకాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, చిన్నం బాలరాజు, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్, రైతు సంఘం అధ్యక్షులు కొత్త పర్వతాలు యాదవ్,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, తాడూరి పరమేష్, మహేశ్వర్ రెడ్డి, బాలరాజు, ఆల్మసిపేట కృష్ణ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాజపేట :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల



చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తాలో సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పటాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటిగుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగరాజు, బెడిదే వీరేశం, నాగిర్తి గోపి, బొంగోని ఉప్పలయ్య, మోత్కుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించటం జరిగినది. తదనంతరం బిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లా డుతూ 2001వ సంవత్సరంలో పార్టీని స్థాపించి పేదల పక్షాన రైతు బాంధవుడుగా నిలిచిన తెలంగాణ బాపు కెసిఆర్‌కి నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి బందోబస్తు పర్యవేక్షణ చేసిన జిల్లా ఎస్పీ





చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణలోని రెండో అతిపెద్ద జాతర అయిన లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర బందోబస్తును గత కొద్దిరోజులుగా సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ దగ్గరుండి, పలుమార్లు జాతరను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. డ్రోన్ కెమెరాల ద్వారా జాతర పరిసర ప్రాంతాలన్నిటిని తనిఖీ చేశారు. పెద్దగట్టు జాతర పోలీసు కంట్రోల్ రూం నుండి జాతర బందోబస్తు తదితర విషయాలను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఇతర అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నారు.

### సైబర్ నేస్తం ద్వారా

## మోసపోయిన బాధితుల సమస్యలను పరిశీలించిన ఎస్పీ

నల్గొండ జిల్లా బ్యూరో



సోమవారం గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు, సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా మోసపోయిన బాధితుల సమస్యలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన నలుగురు బాధితులు నేరుగా పిర్యాదు మరియు ఆరుగురు బాధితులు ఫోన్ కాల్ ద్వారా వారి సమస్యలు తెలియజేయడం జరిగింది. ఎవరైనా బాధితులు సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే 1930 గాని, https://www.cyber-crime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు. ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.

### ఓ లింగా నామస్మరణలతో

# మారుమోగుతున్న పెద్దగట్టు జాతర

### జాతర ఏర్పాట్ల పై సంతోషం వ్యక్తం చేస్తున్న భక్తులు, ప్రజలు







చివ్వెంల, మేజర్‌న్యూస్ : యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీలింగమంతుల స్వామి వారి జాతరలో రెండో రోజు చౌడమ్మ తల్లికి భక్తులు సాంప్రదాయరీతిలో బోనాలను అత్యంత వైభవంతో సమర్పించారు. ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశానుసారం పెద్దగట్టు జాతర నేపథ్యంలో తెలంగాణతోపాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘుడ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో, పూలు, పసుపు కుంకుమలతో పూజించిన గంపలతో, డప్పు దరువుల శబ్దాలకు నృత్యాలు చేస్తూ ఓ లింగా నామస్మరణలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఇప్పటికే సుమారుగా 3 లక్షలకుపైగా రెండు రోజులలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జిల్లాలో రవాణా శాఖ ద్వారా రెండు డిపోల ద్వారా 100కి పైగా ఆర్టీసి బస్సులలో భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుంటున్నారు. వైద్యఆరోగ్య శాఖ వారు ఏర్పాటు చేసిన 17 మెడికల్ క్యాంప్‌లలో ప్రథమ చికిత్స సేవలు అందించటంతో పాటు అత్యవసర సేవల కొరకు అంబులెన్స్ సర్వీస్ కూడా అందుబాటులో ఉంచడం జరిగింది. జాతరలో భక్తుల కొరకు స్నానఘట్టాల వద్ద నీటికొరత లేకుండా ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలించి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. జాతరలో రెండు రోజులలో తప్పిపోయిన 25 మంది చిన్న పిల్లలను శిశుసంక్షేమ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. జాతరలో 2వేల మంది పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఏర్పాటు చేసిన మార్గాల ద్వారా భక్తులని గుట్టపైకి స్వామి వారి దర్శనానికి పంపించడం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ మళ్ళించి భక్తులకి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గుట్టపైన, పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ జాతరలో పలు ప్రాంతాలను పరిశీలించి భక్తులు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యేక అధికారుల ద్వారా తెలుసుకొని ఎప్పడికప్పుడు దిశానిర్ధేశ్యం చేస్తున్నారు. అలాగే చెరువులో నీరు ఎక్కువగా ఉన్నందున కట్టవైపు పిల్లలు, వృద్ధులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవడంతోపాటు నిరంతరం నీటి పారుదల శాఖ అధికారులు, పోలీసుల పర్యవేక్షణ చేస్తున్నారు. జాతరలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతరకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితోపాటు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు దర్శనం చేసుకున్నారు.

## నిరంతరం నిఘా ఉంచాలి

### పోలీసు భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జాతర ప్రశాంత వాతావరణంలో సాగేందుకు పోలీసులు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. పెద్దగట్టు జాతర నేపథ్యంలో రెండవ రోజున పోలీసు కంట్రోల్ రూమ్ నందు సిసి కెమెరా విజువల్స్‌ని పరిశీలించి జాతరలో ఎలాంటి సంఘటనలు జరగకుండా నిరంతరం పోలీసులు ఘస్తీ నిర్వహించాలన్నారు. తదుపరి ప్రత్యేక అధికారులతో కలిసి పలు సెక్టార్‌లను సందర్శించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సమస్యలపై సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెరువుకట్టపై పోలీసులు పర్యవేక్షించాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవి, ఆర్డీఓ వేణుమాధవరావు, ఈఓ కుశలయ్య, తహశీల్దార్‌లు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



### సంస్కృతి

## సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### - కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : అనాధిగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమరవరం గ్రామంలో జరుగుతున్న శ్రీలింగమంతుల గంగాదేవి జాతరలో ఆమె పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్మాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అన్నెం శౌరెడ్డి, మాజీ సర్పంచ్ ఉస్తేల గుర్వారెడ్డి, కర్నాటి వీరనాగిరెడ్డి, ఉస్తేల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.